పాలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు.. ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - ఉండి (పశ్చిమ గోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం పెదపుల్లేరు శివార్లలో గురువారం స్థానిక ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. భీమవరం పట్టణ శివార్లలో నరసింహపురం వద్ద ఉన్న వెస్ట్‌ఫీల్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సులో ఆరుగురు విద్యార్థులు ఉండి మండలం అర్తమూరు గ్రామంలో ఎక్కారు. పెదపుల్లేరు శివారు మేడవరంలో మిగిలిన విద్యార్థులను ఎక్కించుకునేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో పెదపుల్లేరు శివార్లలో మలుపు వద్ద బస్సు అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లింది. ఈ సమయంలో బస్సు డ్రైవర్ మద్యం సేవించివున్నాడని గమనించిన స్థానికులు అతణ్ణి చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.

1 నుంచి డిఎల్‌డిఒల కార్యాలయాలు ప్రారంభం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డివిజనల్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు (డిఎల్‌డిఒ)ను ప్రారంభించాలని ఆదేశించారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,531 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామ పంచాయతీలకు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని వెల్లడించారు. పల్లె పండుగ 2.0తో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఇళ్ల నిర్మాణాలను సకారంలో పూర్తికి కృషి

- గృహనిర్మాణ సంస్థ ఎమ్‌డి అరుణ్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహనిర్మాణ పథకాల్లో భాగంగా ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. విజయవాడలోని నిర్మాణ్ భవన్‌లో, గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.అరుణ్‌బాబును ఆ సంస్థ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా అరుణ్‌బాబు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎండిని కలిసిన వారిలో జెఎసి చైర్మన్ ఒ.భాస్కరరావు, వర్కింగ్ చైర్మన్ మనోజ్ కుమార్, కో చైర్మన్ రమణ, ఎఇల సంఘం అధ్యక్షులు చక్రవర్తి, కార్యదర్శి తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనకు సహకారం

- మెల్‌బోర్న్ వర్శిటీ విసికి నారా లోకేష్ వినతి
- ఆస్ట్రేలియా పర్యటనలో పలువురితో భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనకు, ఎఐ, తదితర అత్యాధునిక అంశాల అభివృద్ధికి సహకరించాలని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మాజాన్సన్‌ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఐదో రోజు అయిన గురువారం నాడు ఆయన పలువురితో భేటీ అయ్యారు. మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఎమ్మాజాన్సన్‌తో సమావేశమయ్యారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కు సహకరించాలని తెలిపారు. పంట దిగుబడులు, వాటర్‌మేనేజ్‌మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించాలని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైపుణ్యాలను పంచి ఎపి పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఎపిలో ఫార్మసీ, పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్యప్రణాళిక అభివృద్ధికి సహకారం అందించాలని యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా డిప్యూటీ వైస్ ఛాన్సలర్ నటాలీ బ్రౌన్‌ను కలిసి మంత్రి కోరారు. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ అనుసంధానించాలని తెలిపారు. వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా, హెల్త్ కే నెట్‌వర్క్‌ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించాలని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఎపి ఫార్మసీ విద్యార్థుల స్కిల్ సర్టిఫికేషన్స్‌ను బెంచ్ మార్కు చేయాలని విజ్ఞప్తి చేశారు.



మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం విసి జాన్సన్ బృందంతో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలి

విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జిసిసి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజల్ సెజ్ పాల్, ఎంటర్ ప్రైజ్ ఇంటిలిజెన్స్ హెడ్ దినేష్ కంతేటిని లోకేష్ కోరారు.

గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఎపి పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై కలిసి పనిచేయాలని విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌ను మరో భేటీలో లోకేష్ కోరారు. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఎపికి అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ రంగంలోనే వైద్య కళాశాలలు

- జెవివి అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థ కొనసాగాలని జన విజ్ఞాన వేదిక (జెవివి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జెవివి రాష్ట్ర కమిటీ ప్రచురించిన 'పిపిపి పేరుతో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు' అనే పుస్తకాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో జీవించే హక్కు కల్పించిందని, అందులో భాగంగా దేశంలోని ప్రతి పౌరుడు ప్రభుత్వం ద్వారా వైద్యం, ఆరోగ్యం పొందవచ్చన్నారు. ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాల్సిన 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను జిఒ 590తో పిపిపి విధానంలోకి మార్చడం ప్రజల హక్కులన కాలరాయడమేనని వెల్లడించారు. ఈ వైద్య కళాశాలతో వైద్య విద్యను పొందడమే కాకుండా ప్రతి కళాశాలకు అనుబంధంగా 300 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉండటంతో ఆయా ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సదుపాయాలు పొందవచ్చని తెలిపారు. మెడికల్ రిప్రెజెంటిస్ యూనియన్ నాయకులు యు.కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య హక్కులకు, పేద ప్రజల వైద్యానికి హామీ ప్రభుత్వ వైద్య కళాశాలలోనే సాధ్యమవుతుందని, గతంలో మంజూరైన 17 వైద్య కళాశాలల్లో 10 కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజారోగ్య వేదిక నాయకులు రామావతారం మాట్లాడుతూ.. వైద్య విద్యను, ఆరోగ్యాన్ని అంగడి సరుకుగా మార్చే పిపిపి విధానాలను విరమించుకోవాలని, 10 వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిపిపి విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునేలా చేసే కృషిలో భాగంగా 'పిపిపి పేరుతో వైద్య కళాశాలల ప్రవేటీకరణ వద్దు అనే పుస్తకాన్ని ప్రచురించినట్లు చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలల రక్షణకు జెవివి చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నాయకులు సూర్యారావు, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

అదాని సిమెంట్ ఫ్యాక్టరీ రద్దుకు వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని విశాఖ గాజువాకలోని పెదగంట్యాడలో ఏర్పాటు చేయొద్దంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చేత స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయమే ఫైనల్ అని పల్లా చెబుతున్నారని, ఆ మాటకు కట్టుబడి ఉండి, చిత్తశుద్ధితో వ్యవహరించి ఫ్యాక్టరీని రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా నాయకులు కె సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏరియా కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజా పోరు జిల్లా కార్యదర్శి కె దేవసహాయం మాట్లాడుతూ ఇప్పటికే గంగవరం పోర్టుతో గాజువాక నియోజవర్గం మొత్తం కాలుష్యమయమై ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే గాజువాక నివాసయోగ్యంకాని ప్రాంతంగా మారుతుందన్నారు. నగరంపైనా కాలుష్య ప్రభావం ఉంటుందన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జీపు జాతాలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్

గిరిజన విద్యార్థుల ప్రాణాలంటే అంత అలుసా?

- ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో తక్షణమే సమస్యలు పరిష్కరించాలి
- జీపు జాతాలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్

ప్రజాశక్తి - పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న నిరు పేద విద్యార్థుల ప్రాణాలంటే పాలకులకు లెక్కలేనితనంగా మారిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ విమర్శించారు. కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో విష జ్వరాలు, ఇతర జబ్బుల బారిన పడి గిరిజన విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా నిరక్ష్యంగా వ్యవహరిస్తుండటం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అనిల్, పి అఖిల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జీపుజాతాను రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సమస్యలపై ఇప్పటికైనా స్పందిచకపోతే రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వారానికి రెండుసార్లు హెల్త్ చెకప్ చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు ఎఎన్ఎంలను నియమించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అనారోగ్యంతో మరణించిన 11 మంది విద్యార్థుల కుటుంబ సభ్యులకు రూ.50 లక్షలు చొప్పున పరిహారం అందించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డి పండు, శరత్, శ్రావణి, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జె రామయ్య, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్)

Piramal Finance

రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు పిరమల్ అమిత భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమానీ జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070. సిఐఎన్ : L65910MH1984PLC032639 వెబ్ సైట్:- www.piramalfinance.com.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 (1)తో చదవబడుతుంది. కింద సంతకం చేసిన వ్యక్తి పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్) (గతంలో పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఈ చట్టం) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులను జారీ చేశారు, ఈ క్రింది రుణగ్రహీత(లు) ("చెప్పబడిన రుణగ్రహీత(లు)") వారికి జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు)లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరారు, అవి క్రింద ఇవ్వబడ్డాయి. పైన పేర్కొన్న దానికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు, ఇక్కడ క్రింద సూచించబడిన మొత్తాలను, పైన పేర్కొన్న డిమాండ్ నోటీసు(లు)లో వివరించిన విధంగా ఇదేనపు వడ్డీతో సహా, క్రింద పేర్కొన్న తేదీ(లు) నుండి చెల్లించు మరియు/లేదా రియలైజర్ తేదీ వరకు, రుణ ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన, ఇతర పత్రాలు/రచనలు, ఏవైనా ఉంటే, చెల్లించవలసి ఉంటుంది, చెల్లించవలసిన మొత్తాలను పిఎఫ్ఎల్‌కి చెల్లించమని, రుణగ్రహీత(లు)కి మరోసారి నోటీసు ఇవ్వబడింది. రుణం యొక్క సరైన చెల్లింపుకు భద్రతగా, కింది ఆస్తులను ఆ రుణగ్రహీత(లు) వరుసగా పిఎఫ్ఎల్‌కి తనఖా పెట్టారు.

లోన్ కోడ్/అకౌ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదీ కిందిన మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) యొక్క వివరణ
లోన్ కోడ్ నెం : M0181609, ఏలూరు (బ్రాంచ్), ప్రదీప్ కవుదాసి (రుణగ్రహీత), కుమారి కవుదాసి (సహ-రుణగ్రహీత 3)	తేది : 10-09-2025, రూ.31,18,277/-(ముప్పై ఒక్క లక్షల పద్దెనిమిదివేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయలు). ఎన్‌పిఎ (03-08-2025)	సబ్-రిజిస్ట్రార్ చింతలపూడి పరిధిలోని ఏలూరు జిల్లా, లింగపాలెం మండలం, రంగంపురం ఎన్‌పిఎ గ్రామం మరియు పంచాయతీ ప్రాంతంలో ఉన్న జనసమెంట్ నెం. 94 ప్రకారం (ఆస్తి పన్ను రసీదు ప్రకారం) ఆర్.ఎస్.నెం. 162/2 బోరింగ్ బోర్ నెం. 1-94లో (ఆస్తి పన్ను రసీదు ప్రకారం) 629.20 చదరపు గజాలు లేదా 526.09 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు, సబ్-రిజిస్ట్రార్ చింతలపూడి పరిధిలోకి వస్తుంది.
లోన్ కోడ్ నెం : HLSA0005DA97, విశాఖపట్నం(బ్రాంచ్), గంటా అంజిత (రుణగ్రహీత), గంటా శివబాబు (సహ-రుణగ్రహీత 1)	తేది : 16-09-2025, రూ.20,19,994/- (ఇరవై లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై నాలుగు రూపాయలు). ఎన్‌పిఎ (03-06-2025)	"శ్రీ ఆదిత్య ఎన్‌క్లేవ్" గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లియట్ నెం.జ-1, 400 చదరపు గజాలలో 66.67 చదరపు గజాల విస్తీర్ణంలో పంతొమ్మిది చదరపు గజాల భూమి మరియు ఆదిత్య సగర్ లేఅవుట్‌లోని ఫ్లాట్ పంచ నెం.36 మరియు 48లో 1000 చదరపు అడుగుల స్తంభం విస్తీర్ణంలో ఉంది. సర్వే నెం.77/1, 77/2 పరిధిలోకి వస్తుంది. ఇది విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం ఎన్‌ఎడి, 03- వేపగుంటవిశాలెం గ్రామంలో ఉంది మరియు మొత్తం స్థలం: **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.37 మరియు 49, **తూర్పు:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఫ్లాట్: **ఉత్తరం:** ఓపెన్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం.జ-2, తూర్పు: ఓపెన్ స్పేస్, పశ్చిమం: ఓపెన్ స్పేస్.
లోన్ కోడ్ నెం : BSSA0002C336, విశాఖపట్నం(బ్రాంచ్), చామంతుల సాంబమూర్తి (రుణగ్రహీత), చామంతుల మల్లీశ్వరి (సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.39,76,801/- (ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై ఆరువేల ఎనిమిదివందల ఒక్క రూపాయలు). ఎన్‌పిఎ (03-08-2025)	విశాఖపట్నం జిల్లా చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, చోడవరం మండలం, చోడవరం గ్రామ పంచాయతీ పరిమితులు, చోడవరం గ్రామం, సర్వే నెం 44/3, వార్డు నెం 14, బ్లాక్ నెం 14. దుద్దుపీథి పైన్నిం వైపు చోడవరం నుండి ఎన్‌హెచ్ పీథికాద రోడ్డు, డోర్ నెం 14-35 ప్రకారం 14-35 పత్రం ప్రకారం 14-35. 429.3 చ.అ గజాలు లేదా 360-612 చ.మీ భూమి స్థలం మరియు సరిహద్దులు.
లోన్ కోడ్ నెం : M0113627, విశాఖపట్నం(బ్రాంచ్), చామంతుల సాంబమూర్తి (రుణగ్రహీత), చామంతుల మల్లీశ్వరి (సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.56,58,411/- (ఏభై ఆరు లక్షల ఏభై ఎనిమిది వేల నాలుగు వందల పదకొండు రూపాయలు). ఎన్‌పిఎ (03-08-2025)	విశాఖపట్నం జిల్లా చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, చోడవరం మండలం, చోడవరం గ్రామ పంచాయతీ పరిమితులు, చోడవరం గ్రామం, సర్వే నెం 44/3, వార్డు నెం 14, బ్లాక్ నెం 14. దుద్దుపీథి పైన్నిం వైపు చోడవరం నుండి ఎన్‌హెచ్ పీథికాద రోడ్డు, డోర్ నెం 14-35 ప్రకారం 14-35 పత్రం ప్రకారం 14-35. 429.3 చ.అ గజాలు లేదా 360-612 చ.మీ భూమి స్థలం మరియు సరిహద్దులు.
లోన్ కోడ్ నెం : HLSA0005A3EA, విశాఖపట్నం(బ్రాంచ్), వట్టిరుబి శివలోవరాజు (రుణగ్రహీత), వట్టిరుబి దేవి (సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.26,67,162/- (ఇరవై ఆరు లక్షల అరవై ఏడు వేల నూట అరవై రెండు రూపాయలు). ఎన్‌పిఎ (03-09-2025)	నెం.414, మూడవ అంతస్తు, 895 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఎమ్‌విపి మరియు ఎమ్‌కె పాల్స్, బ్లాక్-డి, ఎస్.నెం.59-18, 60-1, 58/3, 52-6, 60-6, పట్టా నెం.61 మరియు 62, హెచ్‌పిసిఎల్ బంక్/బ్యాంక్, కూర్మనపాలెం, విశాఖపట్నం-530046, ఆంధ్రప్రదేశ్.
లోన్ కోడ్ నెం : 01600003357, విశాఖపట్నం(బ్రాంచ్), పినీల కల్లూరు (రుణగ్రహీత), అరుణ కల్లూరు (సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.42,46,671 (నలభై రెండు లక్షల నలభై ఆరువేల ఆరువందల డెబ్బై ఒక్క రూపాయలు). ఎన్‌పిఎ (08-06-2025)	విశాఖపట్నంలోని మహారాణిపేట వార్డులో అసెస్డ్ నెం. 29999/851 స్థానాన్ని కలిగి ఉన్న గోల్డెన్ వ్యూ అపార్ట్‌మెంట్స్ అని పిలువబడే అపార్ట్‌మెంట్ యొక్క 3వ స్టిల్ ఫ్లోర్ మార్స్‌లో 1705 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో నార్లవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501తో పాటు, 87 చదరపు గజాల విస్తీర్ణంలో రేరా 823 చదరపు గజాలలో 72.73 చదరపు మీటర్లు లేదా 588.03 చదరపు మీటర్ల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా.
లోన్ కోడ్ నెం : 21200042111, విశాఖపట్నం(బ్రాంచ్), కుచెర్లపాటి రామకృష్ణప్రసాద్(రుణగ్రహీత), కుచెర్లపాటి శైలజ (సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.62,00,862/- (అరవై రెండు లక్షల ఎనిమిది వందల రెండు రూపాయలు). ఎన్‌పిఎ (11-05-2025)	టౌన్ నెం. 27-3-199 లో ఉన్న ఇల్లు, జిఆర్+2 అంతస్తుతో, 325.33 చదరపు గజాల విస్తీర్ణంలో, ఎస్.నెం. 133/4, పట్టా నెం. 434, చినగంటయాడ గ్రామం, గాజువాక, బిసి బంక్ వెనుక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026 ద్వారా కవర్ చేయబడింది.
లోన్ కోడ్ నెం : 21200042517, విశాఖపట్నం(బ్రాంచ్), బాలవెంకట చంద్రశేఖర్ వడ్లముడి(రుణగ్రహీత), ప్రకాష్ వడ్లముడి(సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.39,10,753/- (ముప్పై తొమ్మిది లక్షల పదివేల ఏడువందల ఏభై మూడు రూపాయలు). ఎన్‌పిఎ (11-05-2025)	ఫ్లాట్. నెం. 3/ఎఫ్, 2070 చదరపు అడుగుల ఫ్లాట్ ఏరియాతో, మరియు 80 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్థలం. 2వ అంతస్తు, డి సమ్మిట్ 696 యొక్క స్టేజ్-1 కింద గంగోత్రి టవర్, 11-చినగదిలి మండలం, రుషి కొండ ఐటీ పార్క్ రోడ్, మధురవాడ తాలూకా రెవెన్యూ గ్రామం యొక్క ఫ్లాట్ నెం. 3 యొక్క ఎస్.నెం.126/6సి, 126/7సి, 126/9సి. 126/10సి లో ఉంది, 68.56 చదరపు గజాలు లేదా 57.32 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం మొత్తం విస్తీర్ణంలో ఎన్ 5-90 సెంట్లు లేదా 23876.25 చదరపు మీటర్లు విభజించబడని నిష్పత్తిలో ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్ -531173, మధురవాడ జిల్లాలోని బోహా రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్‌లోని మిథిలాపురి కాలనీ రోడ్.
లోన్ కోడ్ నెం : 21200042524, విశాఖపట్నం(బ్రాంచ్), బాలవెంకట చంద్రశేఖర్ వడ్లముడి(రుణగ్రహీత), ప్రకాష్ వడ్లముడి(సహ-రుణగ్రహీత 1)	తేది : 26-09-2025, రూ.39,14,826/- (ముప్పై తొమ్మ